శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ట్రావెల్ బస్సు-ట్యాంకర్ ఢీ.. డ్రైవర్లు ఇద్దరు మృతి






**బుచ్చి ఆగష్టు 10 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని ముంబాయి రహదారిలో ఆర్ఆర్ నగర్ వద్ద గురువారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో డ్రైవర్లు ఇద్దరు మృతి చెందారు.నెల్లూరు నుండి బుచ్చిరెడ్డిపాళెం వైపు వసు_న్న ట్రావెల్స్ బస్సు టైరు పంచర్ అవడంతో ఎదురుగా వస్తున్న ట్యాంకర్‌ను ఢీకొట్టింది. బస్సు,లారీ ముందుబాగాలు రెండు నుజ్జు_నుజ్జు అయ్యాయి. ఈ ఘటనలో లారీ డ్రైవర్,బస్సు డ్రైవర్ క్యాబిన్లో ఇరుకొని అక్కడిక్కడే మృతి చెందారు. బస్సులో ప్రయాణిస్తున్న ముగ్గురు ప్రయాణికులకు ప్రాణాపాయం తప్పింది. ప్రమాదాన్ని గమనించిన స్దానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ వీర ప్రతాప్ సంఘటనా స్దలానికి చేరుకున్నారు. పెద్దఎత్తున ట్రాఫిక్ జామ్ అయింది. క్యాబిన్లో ఇరుకున్న డ్రైవర్లను బయటకు తీసేందుకు పోలీసులు పెద్దఎత్తున శ్రమించారు.పోలీసులు ట్రాపిక్‌ను క్రమబద్ధీకరించేందుకు తీవ్ర ఇబ్బందులు పడి ట్రాఫిక్‌ను పునరుద్దించారు. బస్సు డ్రైవర్ యలమంచిపాడుకు చెందిన చాన్‌భాషా అని స్దానికులు తెలిపారు.ట్యాంకులో మృతి చెందిన డ్రైవర్ మహారాష్టకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు.

**మూడు గంటలు శ్రమించిన పోలీసులు**

సంఘటన జరిగిన తరువాత డ్రైవర్లను క్యాబిన్‌లో నుండి తీసేందుకు ఎస్ఐ వీరప్రతాప్ నేతృత్వంలో పోలీసులు మూడు గంటలు పాటు తీవ్రంగా శ్రమించారు.ఒక పక్క వాహనాలలో ఇరుకొని పోయిన డ్రైవర్ల మృతదేహాలు,మరో పక్కల కిలోమీటర్ల మేర ఆగిపోయిన వాహనాలు క్రమబద్ధీకరించేందుకు పోలీసులు నానా అవస్దలు పడ్డారు.

## రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ అక్కడికక్కడే మృతి



**కొడవలూరు ఆగష్టు10 ప్రభాతవార్త:** కొడవలూరు మండలంలోని జాతీయ రహదారిలో ఇఫ్‌కో కిసాన్ సేజ్ వద్ద గురువారం మధ్యహ్నం 2గంటల 45నిషాలకు ఘోర రోడ్డు ప్రమాదంలో జరిగింది. నెల్లూరు వైపు వెళ్లుతున్న ఐరన్ లోడ్ ట్రయిలర్, వీల్స్ జాయింట్ విరిగిపోవడంతో, వెంకటరత్నం అనే ఐరన్‌లోడు డ్రైవరు, ట్రయిలర్‌ను దిగి విరిగి వీల్స్ జాయింట్‌ను పరిశీలింస్తుండగా, ఇంతలో అకస్మాత్తుగా ఒక యాసిడ్ లోడ్ ట్యాంకర్ వెనుకవైపు నుండి ట్రయిలర్‌ను ఢీ కొట్టింది, దానితో ట్రయిలర్ డ్రైవర్ వెంకటరత్నం, ట్రయిలర్ వీల్స్ యొక్క ఎడమవైపు చక్రాల కింద ఇరుక్కుని, అక్కడికక్కడే చనిపోయాడు. అయితే యాసిడ్ లోడ్ ట్యాంకర్ ముందు భాగం నుజ్జు నుజ్జైయింది. ట్యాంకర్ డ్రైవర్‌కు సాదారణ గ్రాయలతో కొడవలూరు పోలీసులకు లోంగి పోవటం జరిగిందని కోడవలూరు ఎస్సై జి. సుబ్బారావు తెలిపారు. మృతి చెందిన దేహాని పోస్ట్‌మార్టం కొరకు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. యాసిడ్ ట్యాంకర్ డ్రైవర్ పై కేసు నమోదు చేశారు.

## జగనన్న ఇళ్ళ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి



**కావలి, ఆగస్టు 10 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని జగనన్న ఇళ్ళ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని మెప్మా పిడి డి.రవీంద్ర తెలిపారు. కావలి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వెనుక వున్న మెప్మా కార్యాలయంలో గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి రవీంద్ర, కావలి మున్సిపల్ కమిషనర్ ఇ.కిరణ్, అపిట్కో డిసివో సి.యం.యం.జె.భారతిలు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్బంగా మెప్మా పిడి సందేహాలను నివృత్తి చేస్తూ త్వరితగతిన ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. ప్రతి ఆర్‌పి ప్రతి సభ్యురాలు చేత 35 వేల రూపాయలు కట్టించి త్వరితగతిన ఇళ్లు పూర్తి చేయాలన్నారు. అన్ని బ్యాంక్ మేనేజర్లతో మాట్లాడటం జరిగిందన్నారు. ప్రతి బ్యాంక్ పాయింట్ పర్సన్‌తో సమీక్షించడం జరిగిందన్నారు.జగనన్న కాలనీలు, అపిట్కో హౌసింగ్‌లో కమ్యూనిటీ ఆర్గనైజర్లతో సమీక్షించి ప్రగతిని చూపించాలన్నారు. అలాలేని పక్షంలో సహించేది లేదని ఆయన తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. పియం స్వనిధి పతాకంలో అర్హులైన ప్రతి చిరువ్యాపారికి ఫలాలు అందాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సివోలు కొండయ్య, అరుణకుమారి, ఝాన్సిలక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు. అనంతరం మెప్మా పిడి రవీంద్రను మున్సిపల్ కమిషనర్, సిబ్బంది ఘనంగా సత్కరించారు.

## నగరంలో 12నుండి రాష్ట్రస్థాయి జూడో పోటీల నిర్వహణ



**నెల్లూరు,ఆగస్టు10 ప్రభాతవార్త-విద్య** తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 12నుండి 15వరకు నగరంలోని స్థానిక కొండాయపాలెం ఇన్‌ఫ్రా ంట్‌జీసెస్ ప్రాంగణంలో జూనియర్, సీనియర్ పురుష, మహిళల రాష్ట్రస్థాయి జూడో చాంపియన్‌షిప్‌ను నిర్వహించనున్నామని జిల్లా జూడో అసోసియేషణ్ అధ్యక్ష్య, కార్యదర్శులు ఆనం రంగమయూర్‌రెడ్డి, ఆనం రామకిషోర్ రెడ్డిలు తెలిపారు. గురువారం నగరంలోని అసోసియేషన్ కార్యాలయంలో పోటీలకు సంభందించిన క్యాలెండర్, లోగోను వారు ఆవిష్కరించారు. ఈ పోటీల్లో రాష్టవ్యాప్తంగా మూడు వందలకు పైగా క్రీడాకారులు హాజరు కానున్నారన్నారు. క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చే క్రీడాకారులకు, క్రీడా కోచ్‌లకు, ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ఉచిత బోజన, వసతి ఏర్పాట్లు కల్పించటం జరిగిందన్నారు. రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణతోపాటూ జాతీయస్థాయి పోటీల ఎంపికలను కూడా నగరంలో నిర్వహించనున్నామన్నారు. జూనియర్ చాంఫియన్‌షిప్‌లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారు న్యూడిల్లో లో జరిగే పోటీల్లో, సీనియర్స్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారు జైపూర్‌లో జరిగే జాతీయస్దాయి పోటీల్లో పాల్గొననున్నారన్నారు. అట్టహాసంగా నిర్వహించ తలపెట్టిన ఈ పోటీల ప్రారంబోత్సవంలో అసోసియేషన్ చైర్మన్ ఆనం రామనారాయణరెడ్డితోపాటూ ప్రముఖులు హాజరు కానున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి వి.వెంకట శశిధర్, ఉపాధ్యక్షులు ఎండీ ముసవీర్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు జిల్లా క్రీడాకారుల ఎంపిక



**నెల్లూరు,ఆగస్టు10 ప్రభాతవార్త-విద్య** ఈనెల12 నుండి పశ్చిమగోధావరి జిల్లా భీమవరంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొనే అండర్-19 జూనియర్ బాల,బాలికల విభాగంలో జిల్లా క్రీడాకారుల ఎంపికలను గురువారం నగరంలోని స్థానిక కెఏసీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా కళాశాల లెక్చరర్స్ రమణారెడ్డి, శ్రీను, పాల్గొనగా, రాష్ట్రస్థాయి పరిశీలకులుగా బి.అశోక్‌బాబు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారిని రాష్ట్రస్దాయి పోటీకు ఎంపిక చేశారు. ఈ సందర్బంగా జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ అద్యక్షులు పాటూరు వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతు జిల్లాస్థాయి పోటీల్లో సత్తా చాటిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా విజయం సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోచ్ ఆర్.ప్రసాద్, కార్యదర్శి గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూశాఖ మంత్రిని కలిసిన జడ్పీచైర్‌పర్సన్



**నెల్లూరు అర్బన్, ఆగష్టు 10, ప్రభాతవార్త** జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ జిల్లాలోని పలు కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా నెల్లూరు విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావును మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# నాలుగేళ్ళలో రెవెన్యూ వ్యవస్థలో అనేక సంస్కరణలు



**ఆత్మకూరు,ఆగస్ట్10ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ళలోనే రెవెన్యూ వ్యవస్థలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావ్ పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా రెవెన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాద్‌రావ్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూజరగని అనేక కార్యక్రమాలు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్నామన్నారు. ఈ క్రమంలోనే సుమారు వంద ఏళ్ళకు పైగా అపరిష్కృతంగా ఉన్న చుక్కల భూముల సమస్యలను పరిష్కరించామని, 20ఏళ్ళుగా సాగుచేసుకుంటున్న భూములకు హక్కులు కల్పించామన్నారు. ఎన్నో ఏళ్ళుగా సాగులో ఉన్న భూమికి ఆ సాగుదారుడే యజమానిని చేసే కార్యక్రమాన్ని అధికారికంగా చేపట్టామన్నారు. భూమిని ప్రజల వద్దకు చేర్చాలనే ఆభూమి వలన వారి స్థితిగతులు మారాలనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారన్నారు. ఆత్మకూరులో సుమారు 20వేల ఎకరాలు చుక్కల భూములకు సంబంధించి రైతులకు హక్కులు కల్పిస్తున్నామని, మరో 6వేల ఎకరాలు కూడా త్వరలో పూర్తిచేస్తామన్నారు. పార్టీలకతీతంగా ప్రాంతాలకు అతీతంగా సంక్షేమాన్ని అందిస్తున్నామన్నారు. పేదల సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు 12,800కోట్లు వెచ్చించి 32లక్షల మందికి ఇళ్ళ స్థలాలు ఇచ్చామన్నారు. ఈనాం భూములు యజమానులకు కూడా పూర్తి హక్కులు కల్పిస్తున్నామని , ఎలిజిబుల్ రైట్స్ ఇస్తున్నామన్నారు. డబల్ రిజిస్ట్రేషన్లు జరగకుండా రిజిస్ట్రేషన్ చట్టంలో కూడా మార్పు తీసుకువచ్చామని దీంతో రిజిస్ట్రేషన్ అయిన వెంటనే ముటేషన్ అయ్యేలా సాఫ్ట్‌వేర్ ను రూపొందిస్తున్నామన్నారు. ప్రతి సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తామన్నారు. జెసి కూర్మానాధ్, ఆత్మకూరు ఆర్‌డిఒ కరుణకుమారి, మాజీ జడ్పీచైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, ఉదయగిరి వైసిపి ఇన్‌చార్జ్ మకపాటి రాజగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ నాయకులు , జడ్పీటిసి సభ్యులు , ఎంపిపిలు, జెజిఎస్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# జువ్వలదిన్నెలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆకస్మిక తనిఖీలు



**బిట్రగుంట, ఆగస్టు 10 ప్రభాతవార్త** బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల ఈ పాఠశాలని ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేసిన తర్వాత పాఠశాల విద్యార్థులకు సరిపడ తరగతి గదులు లేక తుఫాన్ షెల్టర్‌లో గదులు నిర్వహించడం చూసి ఆమెవిస్తుపోయారు.ఈ విషయమై ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని అడుగగా కొత్త భవనాలు నిర్మించుకునేందుకు స్థలం కోసం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చినట్లు వారు తెలిపారు. వెంటనే ఆమె కావలి ఆర్డీవో శీనానాయక్‌కు ఫోన్ చేసి పాఠశాలకు స్థలం ఎందుకు మంజూరు చేయలేదని అడుగగా ఈ విషయం తన దృష్టికి రాలేదని సమాధానం చెప్పడంతో వెంటనే కావలి ఎమ్మెలే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి తెలియజేసి స్థలం మంజూరు చేయిస్తామని తెలిపారు. పాఠశాలకు నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా నిధులు మంజూరై వున్నాయని స్థల సేకరణ పూర్తి కాగానే ఈ సమస్య పరిష్కరించేందుకు తనవంతు ప్రయత్నం చేస్తామని తెలిపారు. విద్యార్థుల ఉత్తీర్ణత,గోరుముద్ద పథకం, పిల్లల పర్యవేక్షణ పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. గ్రామంలోని శ్రీ పొట్టి శ్రీరాములు స్మారక భవనాన్ని సందర్శించి అమరజీవికి ఘనంగా నివాళులర్పించారు. స్మారక భవనంలో ఏర్పాటు చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు జీవితానికి సంబంధించిన చిత్రాలను ఆమె పరిశీలించారు. జువ్వలదిన్నె సచివాలయంలో నా భూమి, నా దేశం కార్యక్రమంలో పాల్గొని స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలను సత్కరించారు. ఆమె వెంట ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రామాయపట్నం పోర్టు ప్రపంచంలోనే అద్వితీయమైన పోర్టు




**గుడ్లూరు, ఆగస్టు10, ప్రభాతవార్త** రామాయపట్నం పోర్టు ప్రపంచంలోనే అద్వితీయమైన పోర్టు అని,దీని నిర్మాణానికి సీఎం జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సహకారం ఎనలేనిదని శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు.సముద్ర తీరప్రాంతాన్ని సద్వినియోగం చేసుకోవాలి,తద్వారా ఆ ప్రాంత యువకులకు సమున్నత ఉద్యోగ అవకాశాలు మెండుగా కల్పించాలనే సదుద్దేశంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రామాయపట్నం పోర్టుకు శ్రీకారం చుట్టారన్నారు.3736కోట్ల ఖర్చుతో నాలుగు బర్తలతో రామాయపట్నం పోర్టును నవయుగ,అరబిందో కంపోనీలు నిర్మిస్తున్నాయన్నారు.డిశంబర్ 23నాటికి మొదటి బెర్త్ పూర్తి అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు.రామాయపట్నం పోర్టు సాకారానికి సహకరించినటువంటి నాలుగు గ్రామాల ప్రజలకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.పోర్టుకు సంబంధించి దక్షిణ భాగంలో 3.64కిలోమీటర్ల రాతిపని ఉత్తర భాగంలో 1.235కిలో మీటర్ల పని పూర్తయిందని తెలిపారు.ఇప్పటికే 50శాతం డ్రెడింగ్ పనులు పూర్తయ్యాయని మరో మూడు నెలల్లో పూర్తిస్థాయిలో డ్రెడింగ్ పనులు పూర్తవుతాయని ఎమ్మెల్యే చెప్పారు.మేరీ టైంబోర్డు అధికారులు కూడా చక్కగా పనిచేస్తున్నారన్నారు.38వేల మెట్రిక్ టన్నుల రాయిని రామాయపట్నం పోర్టుకు కేవలం ఒకే రోజులో వినియోగించడం వల్ల ప్రపంచంలోనే ఇది నెంబర్ వన్ రికార్డు కైవసం చేసుకుందన్నారు.అంతే కాకుండా ఇది తుఫాను తీరం దాటే ఏరియా కాదని,అందువల్ల ఈ పోర్టు అత్యధికంగా సురక్షితమైందని ఎమ్మెల్యే వివరించారు.అన్ని కోణాల్లో రామాయపట్నం పోర్టు ఆర్థికంగా, సాంకేతికంగా, ఉద్యోగ పరంగా,ప్రపంచలోనే రికార్డును నెలకొల్పనున్నట్లు ఆశా భావం వ్యక్తం చేశారు.రామాయపట్నం పోర్టు సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రపంచంలోనే అత్యంత విశిష్టమైన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని,ఇది మంచి వ్యాపార కేంద్రంగా వర్ధిల్లుతుందన్నారు.

# ఘనంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం



**నెల్లూరు,ఆగస్టు10 ప్రభాతవార్త-విద్య** జిల్లా విద్యాశాఖ, జిల్లా వైద్యశాఖల సంయుక్త ఆద్వర్యంలో గురువారం నగరంలోని స్థానిక పొదలకూరురోడ్డు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగల నిర్మూలన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్‌వర్మ పాల్గొని మాట్లాడారు. పిల్లలు, విద్యార్థులు ప్రతి నిత్యం వారి చేతులను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చేతులు కడగకుండా ఎటువంటి ఆహారం భుజించరాదన్నారు. ఇంట్లోనుండి భయటకి వెల్లేప్పుడు తప్పని సరిగా చెపు_లు దరించాలని, క్రీడా మైదానాల్లో ఆడుకునే సమయాల్లో కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలపై అవగాహన కల్పించి విద్యార్ధులచే వాటిని తీసుకునేలా చేశారు. జిల్లా వైద్యాదికారి డాక్టర్ పెంచలయ్య మాట్లాడుతు పిల్లలకు కడుపులో నులిపురుగులు ఉండటం చేత పోషకాహార లోపం వస్తుందన్నారు. రక్తహీనత వచ్చే ప్రమాదం ఉందని, తద్వారా వారు తరచు నీరసంగా కనిపించటం, చురుగ్గా లేకపోవటం మల బద్దకం వంటి సమస్యలు తలెత్తుతాయన్నారు. వీటిని నిర్మూలించేదుకు చిన్నారుల తల్లిదండ్రులు క్రమం తప్పకుండా నులి పురుగుల నివారణకు మందులు వినియోగించాలని కోరారు. మంచి ఆహార లక్షణాలతో మంచి ఆరోగ్యం సొంతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి గంగా భవాని, ,ఏపిసి ఉషారాణి, లక్ష్మీప్రసన్న, ఆర్‌బిఎస్‌కె.డాక్టర్ సుధీర్, జేవిఆర్ కాలనీ మెడికల్ అధికారి , ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు, రైతులకు మేలు చేసే శాఖగా రెవెన్యూశాఖ



**ఆత్మకూరు,ఆగస్ట్10ప్రభాతవార్త:** ఆత్మకూరులో గురువారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిలా_ కలెక్టర్ ఎం.హరినారాయణ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను అమలు చేసే శాఖ నుంచి ప్రజలకు, రైతులకు మేలు చేసే శాఖగా రెవెన్యూ శాఖ గుర్తింపు పొందిందన్నారు. జిల్లాలో రీసర్వే కింద 118గ్రామాల్లో భూముల సర్వే పూర్తిచేసి రైతులకు భూహక్కు పత్రాలు అందించామన్నారు. మిగిలిన 40గ్రామాల్లో త్వరలో పూర్తి చేస్తామన్నారు. చుక్కల భూములకు సంబంధించి 43వేల ఎకరాల భూములకు విముక్తి కల్పించి ధృవీకరణ పత్రాలు అందించారన్నారు. భూములకు పూర్తి హక్కులు కల్పించి రైతులకు సంతోషం నింపడమే లక్ష్యంగా రెరవెన్యూ శాఖ పనిచేస్తుందన్నారు.

**రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి - ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి**

ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో రెరవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెట్టామన్నారు. విఆర్‌ఒలు, వాలంటీర్లతో రెవెన్యూ సమస్యలపై ఇంటింటి సర్వే చేపట్టామని ఈ సర్వేలో వెలుగుచూసిన రెవెన్యూ సమస్యలను త్వరలోనే పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న అసాధారణ నిర్ణయాలతో ఆత్మకూరు నియోజకవర్గంలోని రైతులకు ఎంతో మేలు చేకూరిందన్నారు. ఎన్నో ఏళ్ళుగా అపరిష్కృతంగా ఉన్న చుక్కల భూములు, సాదా బైనామా, అసైన్‌మెంట్ భూములకు హక్కులు కల్పించడం పట్ల రైతులు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆత్మకూరు పట్టణంలో జరిగిన రెవెన్యూ సదస్సులో చుక్కల భూములపై హక్కులు కల్పిస్తూ ధృవీకరణ పత్రాలు అందజేశారు. స్వమిత్వ ఆస్తి కార్డులను మంత్రి ,కలెక్టర్, ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సదస్సులో నియోజకవర్గ పరిశీలకుడు , గుడా చైర్మెన్ గురుమోహన్, మాజీ ఎమ్మెల్సీ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డిలు మాట్లాడుతూ ఈసదస్సులో జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్ , ఆర్‌డిఒ కరుణకుమారి, డిపిఒ సుస్మిత, ఆత్మకూరు మున్సిపల్ చైర్మెన్ వెంకటరమణమ్మ, మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## మాలమహానాడు జిల్లా మహాసభను జయప్రదం చేయండి



**బుచ్చి ఆగస్టు 10 ప్రభాతవార్త:** ఈనెల 11 న నెల్లూరులోని టౌన్‌హాలులో జరిగే మాల మహానాడు జిల్లా మహా సభను జిల్లాలోని సోదరులందరు,మేధావులు ,మాల మహానాడు, జిల్లా,మండలస్థాయి నాయకులు,కార్యకర్తలు పాల్గొని విజయ వంతం చేయాలని మాలమహానాడు జిల్లా ఉపాధ్యాక్షులు లాలం పెంచలయ్య పిలుపు నిచ్చారు.బుచ్చిరెడ్డిపాలెంఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మాలమహానాడు జిల్లా అద్యక్షులు బల్లి వెంకయ్య, జిల్లా ప్రదానకార్యదర్శి గద్దెసాల్మాన్‌బాబు, ఈకార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని ఆయన తెలిపారు. మాలమహానాడు 25 సంవత్సరాలు సిల్వర్ జూబ్లి పూర్తి చేసుకున్న సందర్బంగా భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక గురించి మాలలకు రావలసిన పథకాలు,నిధులు,నేటి సమకాలిన రాజకీయాలలో మాలల పాత్ర గురించి రాష్ట్రనాయకులు చర్చించడం జరుగుతుందని తెలిపారు. మాలలందరు గ్రామగ్రామాన కదలి ఈ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఎల్.ఆర్.అగ్రహారం సర్పంచ్ ఎన్నికకు 6 నామినేషన్లు

**జలదంకి, ఆగస్ట్10,ప్రభాతవార్త:** జలదంకి మండలం లింగరాజు అగ్రహారం సర్పంచ్ ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియలో భాగంగ చివరిరోజు గురువారం ఆరు నామినేషన్‌ల్ను దాకలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అదికారి సతీష్‌బాబు తెలిపారు.స్తానిక ప్రాధమిక పాఠశాలలో నిర్వహించిన ఈనామినేషన్ల ఎపిసోడ్‌కు మంగళ తిరుమల,మంగళ చిన్నయ్య,మేకా కిరణ్,మేకా శీనయ్య,పరసు వెంకమ్మ,పరసు మౌళిశంకర్‌లు తమ,తమ నామినేషన్ పత్రాలను అందజేసినట్టు ఆయన తెలిపారు. దీనికి సంబందించి ఉదయం 10గంటనుంచి సాయంత్రం 5గంటలవరకు స్వీకరణ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన వివరించారు.ఈసందర్బంగ సెంటర్‌వద్ద ఎస్.ఐ ఆదిలక్ష్మి తమసిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు.అలాగే కమ్మవారిపాళెం పంచాయతి ఒకటవ వార్డుకు ఒకనమినేషన్,వేములపాడు4,7 వార్డులకు నాలుగునామినేష న్లు,సోమవరప్పాడు ఒకటవ వార్డుకు 2నామినేష్లు,చినక్రాక ఒకటవవార్డుకు ఒక్క నామినేషన్ అందినట్లు ఆయా కేంద్రాల ఆర్.ఒలు తెలియజేశారు.

## వై.సి.పి వాళ్ళు టి.డి.పి.లో చేరేందుకు సిద్దం: బొల్లినేని



**కలిగిరి, ఆగస్ట్10,ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గంలో వై.సి.పికి చెందిన నాయకులు,కార్యకర్తలు తెలుగుదేశంపార్టీలో చేరేందుకు సిద్దంగ వున్నారని అలాంటివాళ్ళను గుర్తించి మనపార్టీలో చేర్పించుకునేందుకు ఆయా మాండల నాయకులు చొరవతీసుకోవాలని ఉదయగిరి టి.డి.పి ఇన్‌చార్జ్ బొల్లినేని వెంకటరామారావు తెలియజేశాడు. గురువారం కలిగిరి టి.డి.పి కార్యాలయంలో ఓటర్ల నమోదు చేర్పులు, మార్పులు కార్యక్రమంపై నియోజకవర్గస్తాయి సమావేశం జరిగింది.ఈకార్యక్రమానికి టి.డి.పి రాష్ట్ర కమిటి ఏర్పాటుచేసిన రాకేష్‌శర్మ కమిటి ఈసమావేశంలో పాల్గొన్నారు.ఈసందర్బంగ బొల్లినేని మాట్లాడుతు ఇదేమిఖర్మ మనరాష్టానికి అనే కార్యక్రమంతప్ప రాష్ట్ర అదిస్టానం చెప్పిన ప్రతి కార్యక్రమం నియోజకవర్గంలో బాగా పనిచేసినట్లు కమిటి కితాబిచ్చిందన్నారు.త్వరలో ఎన్నికలు ఉన్నందున ప్రతివక్క నాయకుడు ఫారం 6,7,8 విషయంలో ప్రత్యేకశ్రద్ద తీసుకోవాలన్నారు. ఎన్నికల వరకు కష్టపడి పనిచేస్తే గెలిచేది తెలుగుదేశమేనన్నారు. ఇటీవల టి.డి.పి జాతీయ ప్రధానకార్యదర్శి లోకేష్‌బాబు నియోజకవర్గంలో చేపట్టిన పాదయాత్ర విజయవంతం చేసినందుకు నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.ఏదిఏమైనప్పటికి ఎన్నికలవరకు ప్రతివక్కరు కష్టపడి పనిచేయాలని బాబును ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతివక్కరు కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మాజీశాసనసభ్యుడు కంభం విజయరామిరెడ్డి,మాజి జట్.పి చైర్మన్ చెంచల్‌బాబుయాదవ్,వంటేరు జయచంద్రారెడ్డి, బొల్లినేని రామారావు, 8 మండలాల నాయకులు, కార్యకర్తలు, బూత్‌కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## రాజ్‌కుమార్ సేవలు యువతకు ఆదర్శం



**కోవూరు, ఆగస్టు10 ప్రభాతవార్త :** విశ్రాంత భారత సైనికాధికారి ఎన్. రాజ్‌కుమార్ సేవలు యువతకు ఆదర్శనీయమని గ్రామ సర్పంచ్ వై. లక్ష్మీకుమారి తెలిపారు. కోవూరు మండలంలోని గంగవరం గ్రామ పంచాయతీలో గురువారం మన భూమి- మన దేశం కార్యక్రమం సందర్బంగా రాజ్‌కుమార్‌కు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత సైన్యంలో 25 సంవత్సరాలు విశిష్ట సేవలు అందించిన వ్యక్తి మన గంగవరం గ్రామంలో ఉండడం గ్రామానికి గర్వకారణం అన్నారు. కార్గిల్ యుద్ధం, వివిధ రకాల ప్రమాదకరమైన పరిస్థితుల్లో వెన్ను చూపకుండా కుటుంబానికి దూరంగా దేశం కోసం రాజ్‌కుమార్ ఎనలేని సేవలు అందించారన్నారు. గ్రామంలో యువత రాజ్‌కుమార్‌ను ఆదర్శంగా తీసుకుని దేశ సేవలో పాలు పంచుకోవాలని కోరారు. అటువంటి వ్యక్తిని గ్రామ పంచాయతీ తరపున తాము సన్మానించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కరుణ, సచివాలయ ఉద్యోగులు మనోరమ, ఇర్షద్, సాకేత్, ముకుంద, సెల్వి, సీఆర్‌ఎంటీ శ్రీనివాసులు, వారునడ సభ్యులు జ్యోతి, నేతలు శ్రీనివాసులురెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి జయరాజ్, వలంటీర్లు ఉన్నారు.

## చిన్నారుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, ఆగస్టు10 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని పాఠశాలల్లో గురువారం ఆల్‌బెండోజోల్ మాత్రలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఇనమడుగు ప్రాథమిక కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్ మాట్లాడుతూ మండలంలో మొత్తం 14884 మంది విద్యార్థులు ఉండగా గురువారం 12801 మందికి ఈ మాత్రలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా నాభూమి-నాదేశం



**కలువాయి ఆగష్టు 10 ప్రభాతవార్త:** మండలంలో ఘనంగా నాభూమి- నాదేశం ఆజాదికా అమృత్ మహోత్స వ కార్యక్రమంలో భాగంగా మండలంలోని చింతలాత్మకూరు ,పర్లకొండ, కనుపూరుపల్లి, కేశమనేనిపల్లి,తెలుగురాయపురం, గ్రామ పంచాయితీలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు అధికారులు,ప్రజా ప్రతినిధులు, మాభూమి-ఆదేశం ,నేలతల్లికి నమస్కారం వీరులకు వందనం కార్యక్ర మాలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన శిలాఫలకంల వద్ద గ్రామ ప్రజలు విద్యార్థులు ,అధికారులు,ప్రజాప్రతినిదులు,సచివాలయ ఉద్యోగులు పాల్గొని ప్రతిజ్ఞ కార క్ర మాన్ని చేశారు.అనంతరం ఆయా గ్రామాలలో పాఠశాలల యందు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి,వైస్ ఎంపిపి పంగా పెంచలనరసారెడ్డి, ఎంపిడిఒ నారాయణ, చింతలాత మ్కూరు సర్పంచ్ ఏలూరు ప్రభావతి,కేశమనేనిపల్లి సర్పంచ్ సంకల కృష్ణయాదవ్, తెలుగురాయపురం సర్పంచ్ వద్దిబోయిన రమణమ్మ, అటవీశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశాన్ని 2047లో అభివృద్ధి చెందిన దేశంగా చూడాలి



**కావలి, ఆగస్టు 10 ప్రభాతవార్త:** భారతదేశాన్ని 2047లో అభివృద్ధి చెందిన దేశంగా చూడాలన్న కలను సాకారం చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. గురువారం 'నా భూమి-నా దేశం' అవగాహన ర్యాలీని కావలి పట్టణంలోని ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి.కిరణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మహ్మద్ హుస్సేన్, కె.అనూరాధలు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 9వ తేది నుండి 15వ తేది వరకు నా భూమి, నా దేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజవానులను, పౌరులను గౌరవించుకోవడం భారదదేశ సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనమన్నారు. కళాశాల విద్యార్థులు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్య విద్యను వ్యాపారంగా మార్చిన ముఖ్యమంత్రి



**కోవూరు, ఆగస్టు10 ప్రభాతవార్త :** దేశంలో ఎక్కడా కూడా ప్రభుత్వ వైద్య కళాశాలలో సీట్లు అమ్ముకోవడం లేదని, అది కేవలం మన రాష్ట్రంలో మాత్రమే వైసీపీ ప్రభుత్వం చేస్తుందని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరులోని టీడీపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్య విద్యలో కాపిటేషన్ ఫీజు విధానాన్ని రద్దు చేసి ప్రతిభ ఆధారంగా పేదవాడు సైతం డాక్టర్లు అయ్యే అవకాశాన్ని నాడు దివంగత నేత ఎన్టీఆర్ కల్పిస్తూ నేడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదవారికి వైద్య విద్యను దూరం చేసేలా 107, 108 జీవోలను తెచ్చారన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో 50 శాతం సీట్లను పేమెంట్ సీట్లుగా మార్చి వైద్య విద్యను వ్యాపారంగా చేశారన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో 50 శాతం సీట్లను పేమెంట్ సీట్లుగా మార్చినందువలన విద్యార్థులు 12 వేలుకు బదులుగా 12 లక్షల ఫీజు కట్టవలసిన పరిస్థితి ఏరనపడింద న్నారు. తమది పేదల ప్రభుత్వం అని చెప్పుకునే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కొత్త వైద్య కళాశాలలో 50 శాతం సీట్లను అంగట్లో పెట్టి అమ్ముకోవడం హేయమైన చర్య కాదా అని ప్రశ్నించారు. ప్రతిభ గల పేద విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేయాలని ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన 107, 108 జీవోలను రద్దు చేసి పాత విధానంలోనే సీట్లను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు సత్యనారాయణరెడ్డి, గోపాల్, విజయ్, లక్ష్మయ్య, రాంబాబు, లీలావర్ధన్, యశ్వంత్, వెంకటేష్‌లు ఉన్నారు.

## బీఎల్‌వోలు బాధ్యతగా విధులు నిర్వహించాలి



**కోవూరు, ఆగస్టు10 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో బూత్ లెవల్ అధికారులుగా నియమించిన వారు తప్పనిసరిగా వారికి ఇచ్చిన బాధ్యతలను పారదర్శకంగా నిర్వహించాలని కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం. రాజారమేష్ ప్రేమ్‌కుమార్ అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన బూత్ లెవల్ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలను ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. మృతులు, గ్రామం నుంచి పర్మినెంట్‌గా దూర ప్రాంతాలకు వెళ్లిన వారి వివరాలను దానికి సంబంధించిన సమాచారంతో తొలగించాలే తప్ప ఈ విషయంలో నిర్లక్ష్యం చూపరాదన్నారు. అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరి ఓటు తప్పనిసరిగా నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఈ నెల 21వ తేది లోగా సంబంధిత బీఎల్‌వోలు పూర్తిచేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా బీఎల్‌వోల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో తహసీల్దార్ ఎం. పద్మజ, తదితరులు ఉన్నారు.

## దేశంలో 2025 నాటికి టీబీ పూర్తిగా కనుమరుగు



**కోవూరు, ఆగస్టు10 ప్రభాతవార్త :** దేశంలో , రాష్ట్రంలో కూడా టీబీ వ్యాధి గ్రస్తులను పూర్తిగా నయం చేసి 2025 నాటికి ఈ వ్యాధిని పూర్తి స్థాయిలో నిర్మూలించేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పనిచేస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ డాక్టర్ సమంత అన్నారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆమెతో పాటు జిల్లా కుష్టువ్యాధి, ఎయిడ్, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ అమరనాథ్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీబీ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం మెరుగైన ఖరీదైన నాణ్యమైన మందులను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. రెండు వారాలకు మించి దగ్గు ఉన్నా, జ్వరం ఉన్నా ఒక్కసారిగా బరువు తగ్గడం, చాతీలో మంటలు రావడం, రాత్రి సమయాల్లో తీవ్రమైన చెమట రావడం, తదితర లక్షణాలు ఉన్న వారందరూ సమీపంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలలో గళ్ల పరీక్ష తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. జిల్లాలో 52 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు 42 మైక్రో సెంటర్లు పనిచేస్తున్నాయన్నారు. ఆయా సెంటర్లలో గళ్ల పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 2590 మంది టీబీ వ్యాధిగ్రస్తులకు ఉచిత సేవలను అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ వైద్యుల సలహాలు, సూచనలు వారు తప్పక పాటించాలన్నారు. ఈ విధంగా చేస్తే ఆరు మాసాల్లో ఈ వ్యాధిని పూర్తిగా నయం చేసేందుకు వీలు కలుగుతుందన్నారు. టీబీ వ్యాధి గ్రస్తులకు విలువైన పోషకాహారం అందించేందుకు దాతలు స్వచ్చంద సంస్థల సహకారంతో పౌష్టికాహార ప్యాకెట్లను అందజేస్తున్నామన్నారు. ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే ఆరోగ్య పరంగా ఇబ్బందులు తప్పవన్నారు. ల్యాబ్‌లో పలు రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించి సూచనలు, సలహాలు చేశారు.

## ఇనమడుగు గ్రామ పంచాయతీ వార్డుకు రెండు నామినేషన్లు

**కోవూరు, ఆగస్టు10 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీ వార్డుకు సంబంధించి గురువారం రెండు నామినేషన్లు దాఖలాలు చేశారని ఎన్నికల అధికారి , ఇరిగేషన్ ఏఈ వెంకటేశ్వర్లు తెలిపారు. వైసీపీ మద్దతుతో మిర్యాల సుప్రజ, టీడీపీ మద్దతుతో ఉండ్రాళ్ల లక్ష్మీప్రసన్నలు నామినేషన్ దాఖలాలు చేశారు.

## జగన్‌ని గద్దెదించడం లక్ష్యంగా గ్రామ సర్పంచ్‌లు పోరు సాగించాలి



**నెల్లూరు అర్బన్, ఆగష్టు 10, ప్రభాతవార్త** నిధులు దారి మళ్లించి గ్రామ సౌభాగ్యానికి తూట్లు పొడు స్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని గద్దె దించడమే లక్ష్యంగా గ్రామీణ ప్రాంత సర్పంచ్‌లు పనిచేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్‌డీ విల్సన్ పిలుపునిచ్చారు. సర్పంచ్ నిధులు దారి మళ్లించడంపై గురువారం నెల్లూరు కలెక్టరేట్ ఎదురుగా జరిగిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విల్సన్ మాట్లాడుతూ 14,15వ ఆర్థిక సంఘం నేరుగా ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాలపై నిధులు పంపిణీ చేస్తే వాటిని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇతర పథకాలకు మళ్లిస్తున్నారని అన్నారు. దాని వల్ల గ్రామీణ అభివృద్ధి పూర్తిగా పడకేసిందని విల్సన్ దుయ్యబట్టారు. గ్రామ సర్పంచ్‌లు ఏ ఒక్క పని చేయలేక కళ్ళ నిండా నీళ్లు నింపుకొని బతుకుతున్నారని విల్సన్ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో రోడ్లు, మంచినీళ్లు, పారిశుధ్యం, వంటి పనులకు నిధులు లేక సర్పంచ్‌లు అల్లాడిపోతున్నారన్నారు. కొందరు ఆత్మహత్య ప్రయత్నాలు చేస్తుంటే మరికొందరు మానసిక స్థితి చాలా దారుణంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం సర్పంచ్‌లకు నిధులు యుద్ధప్రాతిపదికన విడుదల చేయకపోతే రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాల మేరకు వీధి పోరాటం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం ప్రతి బీజేపీ కార్యకర్త ప్రాణాలకు తెగించి పనిచేయడానికి సిద్దంగా ఉన్నారన్నారు. రాబోయే రోజుల్లో బీజేపీ మహోగ్రరూపం జగన్‌కి తెలుస్తుందన్నారు. 151 యొక్క ఎమ్మెల్యే సీట్లు ఇచ్చి పరిపాలించమంటే.. రాష్ట్రాన్ని జగన్‌మోహన్‌రెడ్డి అప్పులపాలు చేశారని దుయ్యబట్టారు. ఈరోజు ప్రతి కుటుంబంపై 7 లక్షల అప్పు పడిందంటే దానికి కారణం జగన్‌మోహన్‌రెడ్డి చేతకాని పాలనే అన్నారు. రాష్ట్రాన్ని అప్పులు ఊబిలోకి దించి జగన్ మాత్రం కొట్లకు పడగలెత్తారని విల్సన్ విమర్శించారు. ఇసుక మద్యం, మైనింగ్ పేరుతో లక్షల కోట్లు ప్రజాధనం జగన్‌మోహన్‌రెడ్డి లూటీ చేశారని విమర్శించారు. రాష్ట్రంలో ఒక్క పరిశ్రమ కూడా జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేయకపోవడం వల్ల రాష్ట్రంలో నిరుద్యోగులు హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై ప్రాంతాలకు వలస వెళ్తున్నారన్నారు. నిరుద్యోగ బూతం యువతను పట్టి పల్లారుస్తుందని, తమ బతుకులు బాగు చేసుకోవడానికి ఏం చేయాలో అర్థం కాక యువత మానసిక వ్యధకు లోనవుతున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు పెట్టలేమని పారిశ్రామికవేత్తలు పారిపోతున్నారన్నారు. రాష్ట్రంలో పనులు చేసిన కాంట్రాక్టర్లు తమకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్ల వాళ్లు తీవ్రమైన మానసిక వ్యధకు లోనవుతున్నారన్నారు.

## ఏఎస్‌పేటలో నాలుగు వార్డులకు నాలుగు నామినేషన్లు

**అనుమసముద్రంపేట, ఆగస్ట్10,ప్రభాతవార్త:** ఏఎస్‌పేట మండలంలోని చిరమన లోని 3వ వార్డుకు 1, వేల్పులగుంట 2,3 వార్డులకుఒక్కొక్కటి, కాకర్లపాడులోని 10వ వార్డుకు 1 వంతున నామినేషన్లు వచ్చాయని ఎంపిడిఒ ఎం.భాస్కర్ తెలిపారు. నాలుగు వార్డులకు నాలుగు నామినేషన్లు మాత్రమే నమోదయ్యాయని ఎంపిడిఒ తెలిపారు.

## మద్యం దుకాణాలు తరలించాలని తహశీల్దార్‌కు వినతి



రాపూరు,ఆగష్టు10ప్రభాతవార్త: జనావాసాలకు దగ్గరగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాల వల్ల ఈ ప్రాంతంలోని ప్రజలు,మహిళలు అనేకఇబ్బందులకు గురైతున్నారని వెంటనే వాటిని వేరే చోటికి తరలించాలని యంఆర్‌పిఎస్ రాపూరు మండల ఆధ్యక్షులుమద్దూర్ శ్రీనివాసులు, యంఆర్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిది గోవిందు రంగయ్యతో పెద్ద ఎత్తున మహిళలను తీసుకోనివెల్లి తహశీల్దార్ ఐ.వి ప్రసాద్‌కు గురువారం వినతి పత్రం సమర్పించారు. మండల కేంద్రమైన రాపూరులోని కోత్తహరిజన వాడ నుండి కోటూరుపాడు వేల్లే దారిలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాల వల్ల మహిళలు,విద్యార్దులుఅనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రధానంగా కోటూరుపాడు నుండి రాపూరుకు హైస్కులుకు,ప్రవేటు పాఠశాలకుకాలేజిలకు వేల్లే విద్యార్దులు నిత్యం మందు బాబులు చేస్తున్న ఆగడాలతో పాఠశాలలకు,కాలేజీలకు రావాలంటే ఇబ్బందులుపడుతున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని జిల్ల కలెక్టర్ మరియు జిల్లా ఎక్సైజ్ అధికారుల దృష్టికి తీసుకువెల్లి మద్యందుకాణాలను వేరే ప్రాంతానికి తరలించి ప్రజల ఇబ్బందులు తోలగించాలని కోరారు. పెద్ద ఎత్తునమహిళలు పాల్గోన్నారు.

## నులిపురుగుల నివారణకు మాత్రలు పంపిణీ



**రాపూరు,ఆగష్టు10ప్రభాతవార్త: జాతియ** నులిపురుగుల దినోత్సవం సందర్బంగా గురువారం రాపూరు మండలంలోని అన్ని పాఠశాలలు,కాలేజిలువసతి గృహాలలో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. మండల కేంద్రమైన రాపూరులోని ఎస్.బి.టి బాలికల ఉన్నత పాఠశాల నందు మండల అభివృద్ధి అధికారి అప్పాజి పాల్గోని విద్యార్థినీలచే మాత్రలను మింగించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జాతియ నులిపురుగుల దినోత్సవం సందర్బంగా మండలంలోని అన్ని పాఠశాలల్లోని1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరి చేత ఈ మాత్రలు మింగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల విద్యాశాఖాధికారులు గుండవోలు శ్రీనివాసులు, జిలానీ బాషా, హెల్త్ సూపర్‌వైజర్ లింగమూర్తి, ఆరోగ్య కార్యకర్త కాంతమ్మ, ఎస్‌యూఒ జె. వెంకటేశ్వర రావు, టిబి సూపర్‌వైజర్ శ్రీనివాసుల రెడ్డి, ఆశాలు, పాఠశాలప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గోన్నారు.

## నిరాదరణకు గురైన అన్వర్‌బేగంను కలిసిన స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు



**కావలి రూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త** కావలి సంకులవారితోట వాయునందన ప్రెస్ వీధిలో కుమార్తె తాహిర,మనుమడు ఖాదర్‌బాషా సంరక్షలో వుంటూ అనారోగ్యంతో బాధపడుతున్న సయ్యద్ అన్వర్‌బేగంను వృద్ధురాలిని కూడా చూడకుండా వారు ఇంటి నుంచి గెంటి వేయడంతో ఆమెను గురువారం కావలి పట్టణంలోని వివిధ స్వచ్చంద సంస్థల నిర్వాహకులు స్వచ్చంద సంస్థల గౌరవాధ్యక్షుడు ఎస్.కె.ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో కలిసి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఖాదర్‌బాషా మాట్లాడుతూ సయ్యద్ అన్వర్‌బేగం వృద్దురాలని కూడా చూడకుండా ఆమె కుమార్తె తాహిరా, మనుమడు ఎస్.కె.ఖాదర్‌బాషాలు ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఆమెకు ప్రతి నెల వచ్చే 2 వేల 750 రూపాయల వృద్దాప్య పింఛను,చేయూత పథకం ద్వారా 18 వేల రూపాయలు వస్తున్నా కూడా ఇబ్బందులు పెట్టి ఇంటి నుండి బలవంతంగా గెంటివేయడం బాధాకరమన్నారు. ఆమె కూతురు, మనుమడికి ఎంత నచ్చచెప్పినా కూడా వినకపోవడంతో నమస్కార్ హోటల్ వెనుక వైపు దూరపు బంధువుల వద్ద తాత్కాలికంగా వుంచడం జరిగిందన్నారు. కావలి సిఐకి వినతి పత్రం కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆయన అన్ని విధాల సహకరిస్తామని చెప్పారన్నారు. ముంగమూరు ఆదరణ కేంద్రం డైరెక్టర్ కె.సింహాద్రితో మాట్లాడి అన్వర్‌బేగంను అక్కడికి పంపేందుకు నిర్ణయించుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్చంద సంస్థల నిర్వాహకులు ఎస్.కె.ఖాదర్‌బీ, వియంయస్ఆర్ మాలి, ప్రసాదరావు, మొగల్ సలీంబేగం, రఫీ అహ్మద్, అబ్దుల్ అలీం, బ్రహ్మయ్య, యం.మాలకొండారెడ్డి, జమీర్‌బాషా, అరుణ్‌కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డికి బుద్ధి మందగించింది



**పొదలకూరు ఆగష్టు 10 ప్రభాతవార్త:** సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి బుద్ధి మందగించి ఏం చేస్తున్నాడో ఏం మాట్లాడుతున్నాడో తెలియడం లేదని వయస్సు పై బడే వరికి కంటి చూపు మందమే... మతిమరుపో .... ఏకారణమో కాని స్పష్టంగా కనబడే అభివృద్ధి సంక్షేమం అతనికి దర్శనం కావడం లేదని పొదలకూరు వైసిపి నాయకుడు ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి ఆరోపించారు.ఇటీవల కాలంలో సోమిరెడ్డి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కార్యక్రమం అయిన రచ్చబండను కాపీ చేసి రచ్చబండా కార్యక్రమం అంటు పల్లెలలో తిరిగుతు రోచ్చురోచ్చు చేస్తున్నాడని గ్రామాలలో రచ్చల మీద కూర్చున్న వ్యక్తులకు కండువాలు కప్పి తమ పార్టీలో చేరారంటు ప్రకటించుకోవడం తెల్లవారే వారి వైసిపి కండువా కప్పుకొని తాము చేరలేదంటు ప్రకటించడం సోమిరెడ్డికి సిగ్గు లేదా అంటు ఆయన ఘటుగా విమర్శించారు.ప్రజలలో గెలిచే సత్తా లేక దొడ్డి దారిని మంత్రి పదవి చేపట్టి అవినీతికి పలుపాడి అధికార దుర్వినియోగానికి తెగబడిన వ్యక్తి అని ఆయన ధ్వజమెత్తారు.సోమిరెడ్డి వయస్సుకి హుందాతనంగా ఉండాల్సిన వ్యకి _ దిగజారుడు మాటలు మాట్లాడుతున్నాడని తమ లాంటి చిన్న వ్యక్తులకు సైతం రాజకీయ సంస్కారం,వ్యక్తి గత గౌరవాలతో నడుచుకుంటున్నామని సోమిరెడ్డి లాంటి వ్యక్తికి వయస్సు పైబడినప్పటికి బుద్ధి జ్ఞానం మందగించడంతో ఇలా ప్రర్తిస్తున్నాడని మండిపడ్డాడు.తమ నాయకుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి నిత్యం ప్రజలలో తిరుగుతు సమస్యలను పరిష్కరిస్తు అభివృద్ధి సంక్షేమమంతో సర్వేపల్లి అబివృద్ధికి పాటుపడుతున్నారని ఆయన గురించి మాట్లాడే నైతిక హక్కు సోమిరెడ్డికి లేదని అన్నారు.అలాగే తెలుగుదేశం పార్టీ పొదలకూరు అద్యక్షులు తమ పార్టీనాయకుల్ని అనవసరంగా ఆరోపిస్తున్నారని అతని సొంతవూరు నావూరుపల్లిలో సోమిరెడ్డికి ఒక్క ఓటు అయినా ఎక్కువగా వేయించగలిగేరాని ఆయన విమర్శించారు.ఏదిఏమైనా సోమిరెడ్డి ఆయన పార్టీ వారు వారి కార్యక్రమాలు వారు చేసుకుంటు పోతే ఎవ్వరికి ఇబ్బంది లేదని అనవసరమైన ఆరోపణలు,విమర్శలకు దిగితే సహించేదిలేదని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో వైసిపి సీనియర్‌నాయకులు కోనం చిన బ్రహ్మయ్య,జడ్‌పిటిసి నిర్మలమ్మ,సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ,స్వర్ణాశేఖర్,బాస్కర్‌రెడ్డి,సోమా బాస్కర్, శివశంకర్,లక్ష్మయ్య, తదితరులు పాల్గోన్నారు.

## రామచంద్రాపురంలో తిరుపతమ్మ, వినాయకుడి గుడిలో చోరీలు



**కావలి రూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం తాళ్ళ పాళెం పంచాయతీ రామచంద్రాపురం గ్రామంలోని తిరుపతమ్మ, వినా యకుడి గుడిలో బుధవారం అర్ధరాత్రి దుండగులు ఆలయాల తలుపులు పగులగొట్టి తిరుపతమ్మ ఆలయంకు రంగులు వేయుటకు అర్చకులు పసుపులేటి శ్రీనివాసులు స్వామి వుంచిన పది వేల రూపాయల దొంగిలించారు. ప్రక్క వీధిలో వున్న వినాయకుడి గుడిలో కూడా చోరీకి పాల్పడ్డారు. అయితే అక్కడ ఏమి దొరకకపోవడంతో వెళ్లిపోయారని గ్రామస్తులు తెలిపారు. కావలి రూరల్ ఎస్ఐ సుమన్ సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

## విద్యార్దులకు నులుపురుగుల మందులు పంపిణి



**వరికుంటపాడు, ఆగస్ట్10, ప్రభాతవార్త:** జాతీయ నులుపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగ గురు వారం వేంపాడు అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్దులకు నులుపురుగుల మందులు పంపిణీ చేశా రు.ఈకార్యక్రమంలో పాల్గొన్న వైద్యాదికారిణులు డాక్టర్ కరిష్మ, అయేషలు మాట్లాడుతు నులుపురుగుల వ్యాప్తిని నివారించడానికి ప్రతి ఒక్కరు ఎల్లపుడు చేతులు శుబ్రంగ వుంచుకోవాలన్నా రు.నులుపురుగుల నిర్మూ లనవల్ల రక్తహీనతను నివారిస్తుందని శారీరక మానసిక ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.అనంతరం చిన్నారులచే నులుపురుగుల మాత్రలు మింగించారు.ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ వెంకటయ్య,హెల్త్ అసిస్టెంట్ యనమల శ్రీనివాసులు,ఎ.ఎన్.ఎం హరిత,సిబ్బంది నవీన్,తేజావతి,తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**వరికుంటపాడు, ఆగస్ట్10,ప్రభాతవార్త:** మండల పరిషత్ సర్వసభ్యసమావేశం శుక్రవారం ఎం.పి.పి గవదకట్ల వెంకటలక్ష్మమ్మ అద్యక్షతన నిర్వహించనున్నట్లు ఎం.పిడి.ఒ విజయభాస్కర్‌రావు తెలిపాడు.ఈసమావేశంలో అన్ని శాఖలఅదికారులతో సమీక్షాసమావేశం నిర్వహించనున్నారని కావున అన్నిశాఖల అదికారులు సర్పంచ్‌లు ఎం.పి.టి.సి సభ్యులు,జట్.పి.టి.సి సభ్యులు హాజరుకావాలని కోరారు.

## ఎన్.డి.డి ప్రోగ్రామ్ విజయవంతం



**దుత్తలూరు(వరికుంటపాడు), ఆగస్ట్10,ప్రభాతవార్త:** జాతీయ నులుపురుగుల నిర్మూలనా కార్యక్రమంలో భాగంగ స్తానికి మోడల్‌స్కూల్ విద్యార్దులకు ఆల్‌బెన్‌డోజోన్ 400ఎం.జి మాత్రలను వైద్యాదికారి ఎస్.డి ఆయూబ్ అప్సర్ ఆద్వర్యంలో మింగించడం జరిగింది. ఈసందర్బంగ ఆయన మాట్లాడుతు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రవేటు పాఠశాల్లో 3800మంది పిల్లలకు మింగించడం జరిగిందని దీనివల్ల పిల్లల శారీరక మానసిక ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ప్రతి వక్కరు తినేముందు తప్పనిసరిగ చేతులను శుబ్రంచేసుకోవాలని సూచించారు. ఎం.ఇ.ఒ వెంగయ్య,ప్రిన్సిపల్ సైమన్‌రావు,సి,హెచ్.ఒ ఓంకారయ్య,సూపర్‌వైజర్లు ఖాజామొహిద్దీన్,ఆరుణకుమారి,మెల్త్ అసిస్టెంట్ నారాయణ,ఎ.ఎన్.ఎం మాధవి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలోకి కాయల మధు



**నెల్లూరు ఆగస్టు 10, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, జిల్లా కార్యదర్శి 19వ డివిజను ముత్యాలపాళెంకి చెందిన కాయల మధు టీడీపీలో చేరారు. గురువారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో కోటంరెడ్డి మధుకి టీడీపీ పార్టీవా కండువా కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికారు. ఆయనతోపాటు దాదాపు 300మంది పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరినవారికి తగు ప్రాధాన్యతను ఇస్తామన్నారు. టీడీపీలో పనిచేసేందుకు ప్రతి ఒక్కరు పార్టీలకి అతీతంగా ముందుకు వస్తున్నారన్నారు. అందరం కూడా ప్రతి కార్యకర్త ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు. అనంతరం మధు మాట్లాడుతూ టీడీపీ పార్టీని బలోపేతం చేసేందుకు తన శక్తివంచన లేకుండా పాటుపడతానన్నారు.

## ఆదరణ కేంద్రంలో కండే వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు

**బిట్రగుంట, ఆగస్టు 10 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంగమూరులోని భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆదరణ కేంద్రంలో గురువారం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని ఫార్చ్యూన్ ఫ్యాక్ట్ లేబుల్ ఇండస్ట్రీ కోఫౌండర్ కండే వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలను స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాయపాటి దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దిలీప్‌కుమార్ మాట్లాడుతూ చిన్నప్పటి నుండి కష్టపడి చదివి దేశ సరిహద్దులు దాటి విదేశాలలో పరిశ్రమలు స్థాపించే స్థాయికి ఎదిగిన కండే వెంకటేశ్వర్లకు తమ సంస్థ ద్వారా నిరాదరణకు గురైన వారి మధ్య జన్మదిన వేడుకలు జరపడం చాలా గర్వంగా వుందన్నారు. కండే వెంకటేశ్వర్లు దానాలు చేయడంలో, పేద విద్యార్థులను చదివించడంలో ఎంతో కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ యం.నరేష్, వెంకటేశ్వర్లు, ఎ.పుల్లయ్య, శ్రీహరి, దివాకర్, ఆలి, దాసు, బాలకృష్ణ, ప్రేమ్‌కుమార్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ఎన్‌డిడి ప్రోగ్రాం




**బిట్రగుంట, ఆగస్టు 10 ప్రభాతవార్త** బోగోలు మండలం కప్పరాళ్ళతిప్పలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో గురువారం ఎన్‌డిడి ప్రోగ్రాంలో భాగంగా 445 మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలను మింగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి డిప్యూటీ డియంఅండ్‌హెచ్‌వో డాక్టర్ బ్రిజిత, నెల్లూరు డిటిసివో, ఎయిడ్స్, కుష్ఠు వ్యాధి నివారణాధికారి డాక్టర్ అమర్‌నాధ్‌రెడ్డి, కోవూరుపల్లి పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ సీమాతబాసు, వైద్య సిబ్బంది పాల్గొని కార్యక్రమ ప్రాధాన్యతను వివరించారు.

## విశ్వనాధరావుపేటలో నా భూమి, నా దేశం




**బిట్రగుంట, ఆగస్టు 10 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలో గురువారం నా భూమి, నా దేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గందూరు మంజుల ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహబూబ్‌బాషా, సచివాలయ కార్యదర్శి చైతన్య, ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, వైసిపి నేత గందూరు శ్రీనివాసులు, వార్డు సభ్యులు బొంతా సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి విద్యార్థులకు రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు

**కావలి, ఆగస్టు 10 ప్రభాతవార్త** ప్రతి విద్యార్థి తమ రక్తగ్రూపును తెలుసుకొని గుర్తింపు కార్డులో నమోదు చేయించుకోవాలని కావలి పట్టణ పాతవూరు పురపాలక సంఘ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎన్.పద్మతులసి తెలిపారు. గురువారం కావలి పాతవూరు పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో వంద మంది ఎన్‌సిసి రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు చేయించారు. కావలి రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి తన రక్తగ్రూపు తెలుసుకోవడం ఎంతో అవసరమన్నారు.రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు చేయించిన రెడ్‌క్రాస్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిలకా మధుసూదన్, ఎన్‌సిసి అధికారి షేక్ మస్తాన్‌వలి, రెడ్‌క్రాస్ రక్తకేంద్రం సిబ్బంది పద్మావతి, శేషమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ, లింగవివక్షత, పౌష్టికాహారంపై అవగాహన



**కావలి, ఆగస్టు 10 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని రాజీవ్‌నగర్ పిహెచ్‌సిలో గురువారం డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో నులి పురుగుల నివారణ, లింగవివక్షత, పౌష్టికాహారంపై అవగాహన, ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ మేఘనచౌదరి అవగాహన కల్పించారు. 1 నుంచి 19 ఏళ్ల లోపు పిల్లలందరికి నులి పురుగుల్ని నిర్మూలించేందుకు అవగాహన కల్పించామన్నారు. అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీలలో ఆల్బ్ండజోల్ మాత్రలు మింగిస్తున్నామన్నారు. నులి పురుగులు వుంటే రక్తహీనత,వికారం, తేలికపాటి కడుపు నొప్పి, వాంతులు,విరోచనాలు, అలసట వుండవచ్చునని తెలి పారు. వీటిని అధిగమించేందుకు ఆల్బ్ండజోల్ మాత్రలు మింగాలన్నారు. అదే విధంగ లింగవివక్షత, పౌష్టి కాహారంపై గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, కమ్యూనిటీ ఆర్గనైజర్ సునీత, ఎఎన్‌యంలు, ఆశా వర్కర్లు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## విద్యార్దులకు నలుపురుగుల మందు పంపీణి



**ఉదయగిరి ఆగష్టు 10 ప్రభాతవార్త** మండలంలోని ప్రభుత్వ పాఠశాల నందు గండిపాళెం వైద్యాధికారిణి శివకల్పనారెడ్డి నులుపురుగుల నివారణ మందును స్కూల్ పిల్లలకు అంద జేశా రు.ఈకార్యక్రమంలో ఆమె మాట్లాడుతు మండలంలోని 9 వేల 282 మందికి గాను 9 వేల 5 మందికి అనగా 97 శాతం నులుపురుగు నివారణ మందును అందజేయడం జరిగిందని తెలిపారు.ప్రతి ఒక్కరు తమ పిల్లలకు తప్పనిసరిగా నులుపురుగుల మందును అందించాలని దాని ద్వారా చాలా వరకు ఆరోగ్య సమస్యలు తగ్గు ముఖం పడుతాయని తెలిపారు.ఈకార్యక్రమంలో వెంట సుబ్బయ్య,ఎఎన్ఎంలు, ఆశావర్కలు పాల్గొన్నారు.

## ఘనంగా అజాదికా అమృత్ మహోత్సవ వేడుకలు



**ఉదయగిరి ఆగష్టు 10 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని ఎంపిడిఒ కార్యాలయం అవరణంలో ఆజాదికా అమృత్ మహోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు.దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు గురువారం ఈకార్యక్రమాన్ని ఉదయగిరి సర్పంచ్ పాములూరు సామ్రాజ్యం అద్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో భాగంగా ఎంపిడిఒ కార్యాలయంలో శిలాఫలకం ఆవిష్కరణ, మొక్కలు నాటడం, ప్రతిజ్ఞ,ర్యాలీ తదితర కార్యక్రమాలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపిడిఒ మల్లికార్జునరావు, జడ్‌పి కో ఆప్షన్ సభ్యులు తాజుద్దీన్,ఉపసర్పంచ్ ముర్తుజా, ఏపిఒ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## 'పేట'లో నులిపురుగుల మాత్రలు పంపిణీ



**అనుమసముద్రంపేట, ఆగస్ట్10ప్రభాతవార్త:** ఏఎస్‌పేట మండలంలో గురువారం నులిపురుగుల నివారణా దినోత్సవం సందర్భంగా ఏఎస్‌పేట పిహెచ్‌సి పరిధిలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు అల్బెండాజోల్ మాత్రలను స్థానిక వైద్యాధికారులు డాక్టర్ సురేష్‌బాబు, డాక్టర్ మంజూల ఆధ్వర్యంలో మింగించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పిహెచ్‌సి పరిధిలోని 3638మంది పిల్లలకు గాను 3530మంది కి మాత్రలను మింగించామన్నారు. ఈ మాత్రలు మింగడం వలన పిల్లలకు కడుపులో ఉండే నులిపురుగులు చనిపోయి రక్తహీనత పౌష్టికాహార లోపం వంటి వ్యాధుల నుండి ఉపశమనం పొందుతారన్నారు. మండలంలోని చిరమన పిహెచ్‌సి పరిధిలోని పలు పాఠశాలల్లో వైద్యాధికారులు డాక్టర్ రహమతున్నీసాబేగం, డాక్టర్ జ్యోతిరాణిలు విద్యార్థులకు మాత్రలను మింగించారు. చిరమన పిహెచ్‌సి పరిధిలో 1847మందిగాను 1682మంది కి మాత్రలను మింగించామన్నారు. ఈకార్యక్రమంలో ఆయా పిహెచ్‌సిల వైద్య సిబ్బంది , ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## బాలుర ఉన్నతపాఠశాలలో డీవార్మింగ్ మాత్రలు పంపిణీ



**వింజమూరు, ఆగస్ట్10ప్రభాతవార్త:** వింజమూరులోని బాలుర ఉన్నతపాఠశాలలో గురువారం వైద్య, ఆరోగ్య సిబ్బంది విద్యార్థులకు డీవార్మింగ్ మాత్రలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి చాకలికొండ వైద్యాధికారి డాక్టర్ మురళీధర్, తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు, ఎంపిడిఒ రాజేష్‌బాబు, ఎంఇఒ సి.హెచ్. మధుసూధన్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈసందర్భంగా వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ డీవార్మింగ్ మాత్రలను మింగడం వలన విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.మాలకొండయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు చదువు ఒక ఆయుధం



**వింజమూరు, ఆగస్ట్10ప్రభాతవార్త:** విద్యార్థుల భవిష్యత్తుకు చదువు ఒక ఆయుధమని ఎంఇఒ సి.హెచ్. మధుసూధన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక బాలుర ఉన్నతపాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకునేందుకు చదువే ఆయుధంగా పనిచేస్తుందని అలాంటి చదువును నిర్లక్ష్యం చేయకూడదన్నారు. విద్యార్థి సంకల్పం ,క్రమశిక్షణ, ఏకాగ్రత వంటి లక్షణాలను అలవరచుకోవాలన్నారు. దాంతోపాటు తల్లిదండ్రులు కూడా విద్యార్థుల భవిష్యత్తులో భాగస్వాములు కావాలన్నారు. పాఠశాల నుండివిద్యార్థి ఇంటికి వచ్చిన సమయంలో తల్లిదండ్రులు పాఠశాలలో జరిగిన పాఠ్యాంశాల గురించి తెలుసుకొని చదువుపై శ్రద్ధ కలిగేలా ప్రోత్సహించాలన్నారు. తమ బిడ్డల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుతున్న పాఠశాలలకు వెళుతూ ఉపాధ్యాయులతో విద్యార్థి ప్రొగ్రెస్‌ను తెలుసుకోవడం ద్వారా విద్యార్థికి విద్యాబోధనలతో ఎంతో తోడ్పడుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యను అభివృద్ధి చేసేందుకు పాఠశాలల రూపురేఖలను పూర్తిస్థాయిలో మార్పు చేసి కార్పోరేట్ పాఠశాలలను తలపించేలా తరగతి గదులను ఏర్పాటు చేశారు. అనంతరం ఇటీవల జరిగిన ఎఫ్ఎ-1 ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాలకొండయ్య, ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాసులురెడ్డి, కె.తిరుపాలు, మల్లిఖార్జున, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఊటుకూరులో నాభూమి-నాదేశం



**వింజమూరు, ఆగస్ట్10ప్రభాతవార్త:** మండలంలోని ఊటుకూరు పంచాయతీలో గురువారం నాభూమి-నాదేశం కార్యక్రమాన్ని ఎంపిడిఒ రాజేష్‌బాబు, తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు ప్రారంభించారు .ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం పర్యవేక్షణలో ఈకార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడుతుందన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రొడ్డా వెంగమ్మ, సచివాలయ సిబ్బంది , వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాలకు 14న బహిరంగ వేలం

**వింజమూరు, ఆగస్ట్10ప్రభాతవార్త:** వింజమూరు పోలీస్‌స్టేషన్‌లో ఈనెల 14వతేదీ సోమవారం పోలీసు శాఖ ఆధీనంలో ఉన్న పలు ద్విచక్రవాహనాలకు బహిరంగ వేలం నిర్వహించనున్నామని ఎస్ఐ సి.హెచ్.కోటిరెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు సెబ్ సమక్షంలో ఈ వేలం నిర్వహిస్తారని ఎస్ఐ తెలిపారు. టివిఎస్ స్టార్ సిటీ ఎపి 26బిబి బైక్ ప్రభుత్వం నిర్ణయించిన ధర 8వేలు, ధరావత్తు రుసుం 800రూపాయలు, బజాజ్‌సిటీ ప్రభుత్వ ధర 10వేలు, ధరావత్తు సొమ్ము 1000రూపాయలు, హీరోహోండా ఫాషన్‌ప్రో ప్రభుత్వ ధర 6వేలు, ధరావత్తు 600రూపాయలుగా నిర్ణయించారు. వేలం లో పాల్గొనే వారు ఆధార్, పాన్‌కార్డ్ కలిగి ఉండాలని, ఒరిజనల్ తప్పనిసరిగా వేలంపాటకు తీసుకురావాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన సొమ్మును 10శాతం ముందుగా చెల్లించాలన్నారు. వేలంపాటలో పాల్గొని హెచ్చుధరకు వాహనాన్ని దక్కించుకున్నవారు వెంటనే ప్రభుత్వ ఖజానాకు చెలానా కట్టి ఆరశీదను తమకు ఇచ్చి వాహనాన్ని స్వాధీనం చేసుకోవాలన్నారు. అలా కాని పక్షంలో ముందుగా ధరావత్తు చెల్లించిన నగదును తిరిగి ఇవ్వరని దాన్ని ఖజానాకు పంపుతామని తెలిపారు.

## గంగమిట్టలో కాలువ పూడికతీత పనులు



**వింజమూరు, ఆగస్ట్10ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని గంగమిట్ట ప్రాంతంలో డ్రైనేజీ కాలువలో పూడికతీత పనులను గురువారం పం చాయతీ అధికారులు ప్రారంభించారు .పారిశుధ్య కార్మికులతో సచివాలయ కార్యదర్శి నాగిరెడ్డి పూడిక తీయించారు. సర్పంచ్ నల్లగొండ్ల సృజన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని 20హ్యాబిటేషన్లలో పారిశుధ్యంపై దృష్టి సారించామన్నారు. ఇప్పటికే పలు చోట్ల ప్రజల అవసరాన్ని బట్టి నూతనంగా డ్రైనేజీ కాలువలను నిర్మించామన్నారు. కొన్ని చోట్ల డ్రైనేజీ కాలువల్లో కొబ్బరి బోండాలు తదితర వ్యర్ధ పదార్థాలను వేయడంతో మురుగునీరు బయటకు వెళ్ళే పరిస్థితి కనిపించడం లేదన్నారు. కావున ప్రజలు వ్యర్థాలను కాలువల్లో వేయరాదని సర్పంచ్ తెలిపారు.

భారతదేశాన్ని 2047లో అభివృద్ధి చెందిన దేశంగా చూడాలి

## నా భూమి, నా దేశం అవగాహన ర్యాలీ




**కావలి, ఆగస్టు 10 ప్రభాతవార్త** భారతదేశాన్ని 2047లో అభివృద్ధి చెందిన దేశంగా చూడాలన్న కలను సహకారం చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. గురువారం 'నా భూమి-నా దేశం' అవగాహన ర్యాలీని కావలి పట్టణంలోని ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి.కిరణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మహ్మద్ హుస్సేన్, కె.అనూరాధలు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 9వ తేది నుండి 15వ తేది వరకు నా భూమి, నా దేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజవానులను, పౌరులను గౌరవించుకోవడం భారదదేశ సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనమన్నారు. కళాశాల విద్యార్థులు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్ని వెంకటేశ్వర్లు మృతదేహానికి నివాళులర్పించిన మాలేపాటి



**కావలి రూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం పంచాయతీ పెదనట్టు గ్రామానికి చెందిన చిన్ని వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యానికి గురై గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, నాయకులు వాయిల శీనుబాబు, చంచంగారి శ్రీనివాసులు, వాయిల మస్తాన్, వాయిల తిరుపతి, ఆవుల యాకోబు, శివ, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మన్నవ విజయకుమారి ఉత్తరక్రియల్లో పాల్గొన్న మాలేపాటి



**కావలి, ఆగస్టు 10 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర సతీమణి విజయ కుమారి ఉత్తరక్రియల్లో గురువారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పాల్గొన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు, కావలి మాజీ మున్సిపల్ ఛైర్మన్, ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు, టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, టిడిపి కావలి నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ గుంటుపల్లి రాజ్ కుమార్‌చౌదరి, మాల్యాద్రినాయుడు, మంచాల ప్రసాద్, జాగర్లమూడి రామారావు, గొట్టిపాటి రాము, వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి ధర్మాన ప్రసాదరావుకు ఎమ్మెల్యే భారీ స్వాగతం



**కావలి, ఆగస్టు 10 ప్రభాతవార్త** రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావును కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి భారీ స్వాగతం పలికారు. గురువారం ఆత్మకూరు నుండి ఉమ్మడి ప్రకాశం జిల్లాకు వెళుతూ మార్గమధ్యంలోని కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి నివాసానికి వచ్చారు. ఎమ్మెల్యే నివాసం వద్ద ఆయనకు భారీ స్వాగతం లభించింది. దుశ్శాలువతో మంత్రిని ఘనంగా సత్కరించి పూలబొకెను అందజేశారు. వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొని ఆయనను సత్కరించారు.

## మహిళల ఆశీస్సులతోనే ప్రారంభం



**నెల్లూరు ఆగస్టు 10, ప్రభాతవార్త-వైద్యం** నేను ఏ కార్యక్రమం చేపట్టినా మహిళల ఆశీస్సులతోనే ప్రారంభించడం నాకు ఆనవాయితీగా మారిందని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం రూరల్ నియోజకవర్గ పరిధిలోని కొత్తవెల్లంటి గ్రామంలో మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో మరలా నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బి శ్రీనివాసులురెడ్డి, జనపాల వెంకటరమణారెడ్డి, కైపు ఆదిత్యరెడ్డి, కట్టా ధర్మయ్య, అమవరపు వెంకటేశ్వర్లు, పిడుగు క్రాంతి, శివకుమార్‌రెడ్డి, పేరం శ్రీనివాసులురెడ్డి, చేకూరు శ్రీనివాసులు, మన్నవరపు కాలయ్య, అనంతయ్య, కొప్పాల వెంకటసుబ్బయ్య, రామ్‌మోహన్‌రెడ్డి, పెంచలయ్య, బిజ్జం పుల్లారెడ్డి, ములుముడి కిష్టయ్య, మారం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే మహిళాభివృద్ధి



**నెల్లూరు ఆగస్టు 10, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రం, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. గురువారం నగరంలోని 40వ డివిజను అధ్యక్షుడు అన్నంగి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొంగూరు నారాయణ, రమ దంపతులు పాల్గొని, ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు మహానాడులో మహిళలకు కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత ఎన్టీ రామారావు ఆనాడే మహిళలకు ప్రత్యేక స్థానం కల్పించిడన్నారు. ఆయన ఆశయసాధనలోనే చంద్రబాబు ముందుకు సాగుతూ మహిళల కోసం దీపం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ప్రతిబిడ్డకి ఏడాదికి రూ.15వేలు, ఉచిత బస్సు ప్రయాణం ఈ నాలుగు ప్రత్యేక పథకాలను టీడీపీ అధికారంలోకి వస్తానే చంద్రబాబు అమలు చేస్తాడని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. 2019 తరువాత ప్రతి వస్తువు ధర విపరీతంగా పెరిగిపోయాయని ఆరోపించారు. నగరంలో ఎక్కడకిపోయినా టీడీపీ అభివృద్ధి గురించి చెప్పడం ఎంతో సంతోషానిచ్చిందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, బ్రహ్మంచౌదరి, గండవరం రమేష్‌బాబు, గంజాం మనోహర్, మట్టిపాటి ముని, పొత్తూరి శైలజ, చలమల శీనయ్య, కొమారి విజయ, బొప్పిడి ప్రసాద్ పాల్గొన్నారు.

## చిరు వ్యాపారికి అండగా నిలిచిన ఇంటూరి



**కందుకూరు, ఆగస్టు10, ప్రభాతవార్త** వలేటివారిపాలెం మండలం శాఖవరం గ్రామానికి చెందిన దేపూరి మాలకొండయ్య చిరువ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలన్న ఉద్దేశంతో కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మాలకొండయ్యకు తోపుడు బండిని ఉచితంగా అందజేశారు. మాలకొండయ్య నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## నారాయణ సిఓ ఐఐటి లో విద్యార్థి స్థాయి ఎన్నికలు




**నెల్లూరు, ఆగస్టు10 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక రమేష్‌రెడ్డినగర్‌లోని నారాయణ సిఓ ఐఐటి పాఠశాలలో గురువారం విద్యార్థులకు విద్యార్థిస్థాయి ఎన్నికలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో చిన్న తనం నుండే మంచి నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ప్రతి ఏటా విద్యార్థులకు ఎన్నికలను నిర్వహించటం జరుగుతుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కీర్తి మాట్లాడుతు విద్యార్థులు రాజకీయాలపై అవగాహన కలిగి ఉండాలని, ఉత్తమ నాయకులు ఉన్నప్పుడే మంచి సమాజం ఏర్పడుతుందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించినప్పుడే విద్యార్థులకు వారి ఓటు హక్కు విలువ తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేసిన అందరికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం రమణారెడ్డి, అకడమిక్ డీన్ యుగంధర్, సిఓ ఇన్‌చార్జి మమత, సిబ్బంది అల్తాఫ్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో కిలాడి



**నెల్లూరు క్రైమ్, ఆగస్టు 10, ప్రభాతవార్త** నగరంలోని స్థానిక చిన్న బజారు పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి ముఖేష్ జ్యువెలర్స్‌లో మోసం చేసి బంగారు ఆభరణాలను ఇవ్వకుండా ఉన్న ముద్దాయిని అరెస్టు చేసి విలేకర్ల సమావేశం నిర్వహించారు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాపులో రిపేరింగ్ ఇన్‌చార్జిగా పనిచేయుచున్న ఖటోకర్ వినోద్ తమ షాపులోని పాత ఆభరణాలను వెంకటేశ్వరపురంకు చెందిన షేక్ గౌస్‌భాషకు 338 గ్రాముల ఆభరణాలను ఇవ్వగా అతను వాటిని రిపేర్ చేసి తిరిగి ఇవ్వకుండా అడిగితే సమాధానం చెప్పకుండా షాపు యాజమన్యాన్ని నమ్మించి మోసం చేశాడని చిన్న బజారు పీఎస్ నందు ఇచ్చిన రిపోర్టు మేరకు సీఐ బి.అశోక్‌కుమార్ సూచనల మేరకు ఎస్సై లతీపున్నీసా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బుధవారం నాడు ముద్దాయి గౌస్‌భాషా ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల సర్వోదయ కాలేజీ ఎదురుగా నిలబడి ఉండగా అతనిని అరెస్టు చేసి అతని వద్ద ఉన్న 326 గ్రాముల బంగారాన్ని మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ కేసును చేధించడంలో ప్రతి చూపిన క్రైమ్ టీమ్ ఏఎస్సై శ్రీహరి, హెచ్‌సీ సురేష్, కానిస్టేబుల్ నరేష్, సుబ్బారావులను నెల్లూరు టౌన్ డీఎస్పీ శ్రీనివాసులురెడ్డి అభినందించి రివార్డులను ప్రకటించారు.

## స్వర్ణాల చెరువు అభివృద్ధి ప్రణాళికలు రూపొందించండి



**నెల్లూరుటౌన్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలోని స్వర్ణాల చెరువు అభివృద్ధి ప్రతిపాదనలను రూపొందించాలని కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను సూచించారు. నెల్లూరు నగరంలోని దర్గామిట్ట బారాషహీద్ దర్గా ప్రాంతంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి కమిషనర్ గురువారం పర్యటించారు. స్వర్ణాల చెరువు తీరం వెంబడి నడక మార్గం, ప్రహరీ గోడల నిర్మాణం, నిరుపయోగంగా ఉన్న వ్యర్థాల నుంచి కళాకృతుల ప్రదర్శన, గాజేబో, మోరల్ ఆర్ట్స్, సస్పెన్షన్ బ్రిడ్జ్ తదితర నిర్మాణాల ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు. నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్‌ఈ సంపత్ కుమార్, ఈఈ సంజయ్, ఈఈ చంద్రయ్య, డీఈ ప్రసాద్, ఏఈలు, ఇరిగేషన్ ఏఈ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రలతో నులిపురుగుల నివారణ



**నెల్లూరు, ఆగస్టు10 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక బుజబుజనెల్లూరులోని శేషు ఇంగ్లీషుమీడియం పాఠశాలలో గురువారం పిఎంపీ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కెనరా బ్యాంక్ మేనేజర్ ప్రదీప్‌కుమార్ మాట్లాడుతు విద్యార్థులకు నులిపురుగుల నివారణపై అవగాహన కల్పించారు. ఆరునుండి 14 సంవత్సరాల వయస్సు ఉన్న ప్రతి చిన్నారి విదిగా ఈ మాత్రలు వినియోగించాలని కోరారు. పిల్లలుమట్టిలో ఆడుకున్నపుడు వారి గోళ్లద్వారా , కలుషిత ఆహారం తీసుకున్న సమయంలో, చెప్పులు లేకుండా తిరిగినప్పుడు, బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్ర విసర్జన చేసినప్పుడు ఈ నులిపురుగులు కడుపులో ఏర్పడి వ్యాప్తి చెందుతాయన్నారు. విశ్రాంత ఏఎస్ఐ షేక్.మహబూబ్‌బాషా మాట్లాడుతు ఏదైనా ఆహారం తినకముందు, మూత్ర, మల విసర్జన చేసిన తరువాత తప్పక చేతులు సబ్బుతో శుభ్రంగా కడ్డుకోవాలన్నారు. క్రమం తప్ప కుండా విద్యార్థులు ఈ మాత్రలను వినియోగించి ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాఖవరపు వేణుగోపాల్, ఆదిశేషు, శివప్రసాద్, సీనియర్ జర్నలిస్టు జేపి తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలను తొలగించాలి

**అనుమసముద్రంపేట, ఆగస్టు10 ప్రభాతవార్త:** ఏఎస్‌పేట మండలం అనుమసముద్రంపేట పంచాయతీ పరిధిలో వెలసియున్న శ్రీశ్రీశ్రీహజరత్ ఖాజా నాయబ్ రసూల్ వారి దర్గా ప్రాంతంలో నగారాఖాణా నుండి ఆనకట్టవరకు ఆక్రమణలను తొలగించాలని, దర్గా మొదటి గేటు నుండి దొరసానమ్మ తోట వరకు ఉన్న ఆక్రమణలను తొలగించాలని, 18అడుగుల వెడల్పు ఉన్న రోడ్డును 30అడుగుల వెడల్పు చేయాలని ఎపి లోకాయుక్త కర్నూలు వారు ఉత్తర్వులు జారీ చేశారని పంచాయతీ కార్యాలయ కార్యదర్శి షేక్ యస్దానిబాషా తెలిపారు. కావున ఏఎస్‌పేట గ్రామకంఠం సర్వే నెంబర్ 133, 124లో దుకాణాదారులు , ఇంటి యజమానులు కలసి 149మంది ఆక్రమణదారులు ఉన్నారని మండల సర్వేయర్ సర్వే నిర్వహించి గత రెండు నెలల క్రితం మార్కింగ్ ఇచ్చారన్నారు. గతంలో ఆక్రమణదారులకు నోటీసులు కూడా పంచాయతీ ద్వారా జారిచేశారన్నారు. పంచాయత ఈసమావేశాలు నిర్వహించి స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించుకోవాలని తెలిపామన్నారు. కానీ ఇప్పటివరకు ఎవరూ ఆక్రమణలను తొలగించలేదని ఈవిషయాన్ని మైక్‌ద్వారా దండోరా వేశామన్నారు. 11వ తేదీ శుక్రవారం సాయంత్రం లోపు ఆక్రమణదారులు స్వచ్ఛందంగా ఆక్రమణలను తొలగించాలని అలా జరగకుండా పంచాయతీ చట్టపరంగా శనివారం పోలీసుల సహకారంతో ఆక్రమణలు తొలగిస్తామని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

## నులిపురుగుల మాత్రలు పంపిణీ



**చేజర్ల, ఆగస్ట్10ప్రభాతవార్త:** చేజర్ల మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా గురువారం చేజర్ల పిహెచ్‌సి వైద్యాధికారిణి హర్షిత ఆధ్వర్యంలో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 1నుండి 5సంవత్సరాల పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందజేశామని, 6నుండి19సంవత్సరాల పిల్లలకు పాఠశాలలు, కళాశాలల్లో పంపిణీ చేశామన్నారు. నులిపురుగుల నిర్మూలన వలన ప్రత్యక్షంగా రక్తహీనతను నివారిస్తుందన్నారు. నులిపురుగుల వలన రక్తహీనత, పోషకారహారలోపం, ఆకలి మందగించడం, నీరసం వంటి సమస్యలను ఎదుర్కొంటారన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్కూల్ విద్యార్థులకు అస్వస్థత



**బుచ్చి ఆగష్టు 10 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని ఒ ప్రవేటు పాఠశాల విద్యార్ధులకు నులుపురుగుల మందు వేయగా వారు అస్వస్ధతకు గురైయ్యారు. బాధిత విద్యార్ధులను వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ అహ్మద్ మాట్లాడుతు కడుపులో నులిపురుగులు ఎక్కువగా ఉండడం వల్ల కడుపునొప్పి, తలతిరగడం లాంటి చిన్నచిన్న సమస్యలు వస్తాయని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. కొద్దిసేపు పిల్లల్ని వైద్యశాలలో పరిశీలించి అనంతరం వారిని ఇండ్లకు పంపించినట్లు తెలిపారు.

## నిడిముసిలి పంచాయతీలో నా భూమి - నాదేశం




**ఇందుకూరుపేట, ఆగష్టు 10, ప్రభాతవార్త** మండలంలోని నిడిముసిలి గ్రామ పంచాయతీలో సర్పంచ్ దువ్వూరు పావనమ్మ ఆధ్వర్యంలో 75 సంవత్సరాల స్వాతంత్ర్య సంబరాల ముగింపులో భాగంగా గురువారం నా మట్టి- నాదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వాతంత్ర్య సంగ్రామంలో అశువులు బాసిన అమరవీరుల త్యాగాలను ఉపాధ్యాయులు వివరించారు. జాతీయ గీతాలాపన జరిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి, సంక్షేమాధికారి, సచివాలయ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



**తోటపల్లిగూడూరు, ఆగష్టు 10, ప్రభాతవార్త** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురష్కరించుకుని గురువారం ప్రత్యేక ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 10545 మంది బాలబాలికలకు నులిపురుగుల మాత్రలను పంపిణీ చేసి భోజనం తర్వాత వారికి అందించినట్లు ఎంపీడీఓ హేమలత తెలిపారు. పాఠశాల ద్వారా 7125 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా 3420 మాత్రాలను పంపిణీ చేశామని తెలిపారు. తోటపల్లిగూడూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో డీఎల్‌డీఓ వసుమతి ఆరోగ్య సిబ్బందితో కలిసి దీనికి సంబంధించిన వివరాలను తెలియజేశారు. సంవత్సరంలో రెండు సార్లు ఫిబ్రవరి 10 ఆగష్టు 10న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్యశాఖ ద్వారా ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ప్రధానంగా పిల్లల్లో పోషక విలువలు తగ్గి అజీర్ణం, బరువు తగ్గుట, రక్తహీనత, కడుపునొప్పి, ఆకలి లేకపోవడం లాంటి లక్షణాలు కారణంగా పిల్లలు ఎదగలేకపోవడాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వాలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. మండల విద్యాశాఖాధికారులు, ఆరోగ్యశాఖాధికారులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ధర్నాకు తరలిన బిజెపి నాయకులు



**బుచ్చి ఆగష్టు 10 ప్రభాతవార్త** బిజెపి రాష్ట్ర అద్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరీ పిలుపు మేరకు గ్రామ సర్పంచ్‌లకు మద్దతుగా కలెక్టరేట్ వద్ద దర్నా కార్యక్రమానికి బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాల్టీ నుండి నగర అద్యక్షులు రామిశెట్టి మోహన్‌బాబు ఆద్వర్యంలో పెద్దఎత్తున కలెక్టరేట్ ధర్నాకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాద్యాక్షురాలు రామిశెట్టి రమణమ్మ, జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు, జిల్లా మహిళా మోర్చ ప్రధానకార్యదర్శి ఆలూరు నాగవేణి, జిల్లా కార వ్యవర్గ సభ్యులు మాచవరం శ్రీనివాసులు, జిల్లా ఎస్‌సి మోర్చ ఉపాధ్యాక్షులు గోళ్ళ నర్సింహులు, కనిసిరి శ్రీనివాసులు, మండల కార్యదర్శి కోనం శ్రీనివాసులు, బిజెవైఎం మండలాద్యక్షులు గోలిసురేంద్ర, తాన మణికంఠ, నీలం వెంకటేశ్వర్లు, ఆవుల హాజరత్‌రెడ్డి, బిజెవైఎం నాయకులు శ్రీనివాసులు, మహిళలు పెద్దఎత్తున తరలివెళ్లారు.

## ర్యాలీగా ధర్నాకు బయలుదేరిన నేతలు



**కోవూరు, ఆగస్టు10 ప్రభాతవార్త :** కోవూరులోని ఆంజనేయస్వామి దేవస్థానం ప్రాంగణంలో గురు వారం పూజలు నిర్వహించుకుని అ క్కడి నుంచి కోవూరు బీజేపీ నేతలు రాష్ట్ర పంచాయతీల నిధుల దుర్వి నియోగంపై ధర్నా కార్యక్రమంకు మోటార్ సైకిల్‌లో ర్యాలీగా బయ లుదేరారు. ఈ కార్యక్రమంలో మం డల బీజేపీ అధ్యక్షుడు రఘురా మయ్య, నేతలు నగేష్, జనార్ధన్, పెంచల్‌రెడ్డి, నాగరాజు, మల్లికార్జున, తదితరులు ఉన్నారు.